# రావి కిరణాలు



రావి రంగారావు

ఆవు

రోడ్డు దాటుతోంది

వాహనమా,

ధర్మాన్ని గుద్దెయ్యకు!

కంచెగానే ఉండాల్సిన

ట్రీ గార్డ్

బాల్యం మొక్కకు

నెత్తి మీద బండయింది.

పెద్ద నోట్లు

కట్టల మీద కట్టలు

అంతస్తుల మీద అంతస్తులు

అనుమతి లేక పగలగొట్టారు.

అటు నాయకులు

ఇటు అధికారులు

నిజాయితీ "వాలీబాలు"కు

దెబ్బల మీద దెబ్బలు.

పటానికి

ప్రశంసల వెల్లువ,

దిగిన మేకు

గుండె శిలువ.

చీకటిలో

రాజకీయాల వాహనాలు

బాగా నడుస్తున్నాయి

లైట్లే మాడిపోయాయి.

కారం

గుంటూరు సంస్కారం

కల్తీ కలిపి

చెరపకు తల్లి శీలం!

నాగరికత "యాసిడ్" తో

కడుగుడు పెరిగింది,

మనసుల "టైల్స్" మధ్య

"వైట్" బంధం తరిగింది.

రోడ్డుకు బైపాస్

మళ్ళీ తప్పదు

పచ్చని పొలానికి

గుండె కోత.

సూర్యు డెందుకో

తడబడ్డాడు,

పడమటి బండ మీద

జారి పడ్డాడు.

దేహం "మొబైల్"

ఆహారం "ఛార్జింగ్"

గుండెకాయ "బ్యాటరీ"...

మనసు "సింకార్డ్".

పరిశ్రమ మూలం

శ్రమ,

శ్రమ లోనే

రమ.

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Ravi+Kiranalu](http://kinige.com/book/Ravi+Kiranalu)**

* * *